keratam.in
www.digital.keratam.in
కెరటం
ఆదివారం, 04 జూన్ 2023 పేజీలు 08

## ఏం ఓరగా బెట్టరని

# రైతు సంబరాలు

- రైతుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలం
- సంబరాల మీద ఉన్న శ్రద్ధ పట్టాల పంపిణీలో లేదు
- వెంటనే ధరణి పోర్టల్ రద్దు చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- సుజాతనగర్ మండలంలో విస్తృత పర్యటన

3

## దేశానికి అన్నం పెట్టే

# అన్నపూర్ణగా తెలంగాణ

- రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం పథకాలు అమలు
- జిల్లాలో పుష్కలంగా అందుబాటులో సాగునీరు
- ప్రకృతి వైపరీత్యాల నుంచి సంరక్షణకు ఒక నెల ముందు పంట వేయాలి
- కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు
- పాల్వంచ మండలం జగన్నాధపురం రైతు వేదికలో రైతు దినోత్సవ వేడుకలు
- ట్రాక్టర్ నడుపుతూ పంచెకట్లుతో హాజరైన కలెక్ట అనుదీప్
- ఆనందోత్సాహాలతో గ్రామ గ్రామం నుండి వచ్చిన రైతులు





**శామ్, జూన్03(కెరటం ప్రతినిధి)**

నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా విలసిల్లుతున్నదని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాల్వంచ మండలం, జగన్నాధపురం రైతు వేదికలో రైతు దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. వేడుకలు ప్రారంభించడానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ ట్రాక్టర్ నడుపుతూ పంచెకట్లుతో హాజరయ్యారు. గ్రామ గ్రామం నుండి వచ్చిన రైతుల ఆనందోత్సాహాలతో స్వాగతం పలికారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరిస్తూ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రభుత్వం అందించిన సందేశాన్ని రైతులకు చదివి వినిపించారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకున్న రైతులు వారి అనుభవాలను తెలియజేశారు. ఉత్తమ ఉత్పత్తులు, అధిక దిగుబడులు సాధించిన రైతులు వారి సందేశాలను ఇతర రైతులకు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా రైతుల అభ్యున్నతి కోసం చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలు, దాని వల్ల కలిగిన లబ్ధిని రైతులకు గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాల నుంచి సంరక్షణ కోసం పంట కాలం ఒక నెల ముందు వేయడం, ఆయిల్ పామ్ సాగు కోసం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వివరించేందుకు రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు, వ్యవసాయ యాంత్రీకరణ, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ, చెరువుల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని అన్నారు. వ్యవసాయ రంగంలో చేసుకున్న ప్రగతిని గుర్తు చేసుకుంటూ నేడు ఈ వేడుకల్లో పాల్గొన్నామని చెప్పారు. జిల్లాలో పుష్కలంగా నీరు అందుబాటులో ఉండటంతో వరి సాగు అధికంగా జరుగుతుందని, ఎకరం వరి సాగు చేసే పెట్టుబడితో 3 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయవచ్చని, 3 సంవత్సరాల తరువాత 3 రెట్లు ఎక్కువ ఆదాయం లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అదనంగా 4 సంవత్సరాలకు కలిపి 50 వేల 910 రూపాయల సబ్సిడీని అందిస్తుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతి గురించి మాట్లాడుతూ ఈ క్లస్టర్ పరిధిలో 2014లో మన దగ్గర వరి 2510 ఎకరాలని, నేడు 3217 ఎకరాలలో సాగు చేస్తున్నారని, 707 ఎకరాల్లో సాగు పెరిగినట్లు చెప్పారు. 2014లో 812 ఎకరాల్లో సాగు చేసిన పత్తి నేడు 1157 ఎకరాల్లో సాగవుతున్నదని, 345 ఎకరాల సాగు పెరిగినట్లు చెప్పారు. గతంలో అన్ని పంటలు 3337 ఎకారాల్లో సాగైన పంటలు నేడు 4495 లకు పెరిగినట్లు రైతుల చప్పట్లతో వివరించారు. గతంలో 500 ఎకరాల్లో సాగైన ఉద్యాన పంట నేడు 891 ఎకరాల్లో సాగవుతున్నదని, 391 ఎకరాలు ఈ 9 సంవత్సరాల్లో సాగులోకి తెచ్చామని చెప్పారు. వెరసి అన్ని పంటలు **మిగతా 2లో...**





## రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా

# తెలంగాణ

- వ్యవసాయం దండగ నుంచి పండుగ చేసిన కార్యదక్షుడ సీఎం కేసీఆర్
- రైతన్నల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు
- వ్యవసాయ రంగంలో విద్యుత్, నీటి సమస్యలను తీర్చిన సీఎం కేసీఆర్
- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ సీతాలక్ష్మి

2

# రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ

- వ్యవసాయం దండగ నుంచి పండుగ చేసిన కార్యదక్షుడ సీఎం కేసీఆర్
- రైతన్నల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు
- వ్యవసాయ రంగంలో విద్యుత్, నీటి సమస్యలను తీర్చిన సీఎం కేసీఆర్
- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ సీతాలక్ష్మి
- మున్సిపాలిటీలోని ఐదో వార్డులో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు
- వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి



**శామ్, జూన్03(కెరటం ప్రతినిధి)**

రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ మారిందని, వ్యవసాయం దండగ నుంచి పండుగ చేసిన కార్యదక్షుడ సీఎం కేసీఆర్ అని, రైతన్నల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వ్యవసాయ రంగంలో విద్యుత్, నీటి సమస్యలను తీర్చిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ సీతాలక్ష్మి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా 21 రోజులపాటు నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా మూడవ తారీకు శనివారం రోజున కొత్తగూడెం మున్సిపాలిటీ ఐదవ వార్డ్లో గంగా హుస్సేన్ బస్తిలో గల రైతు వేదిక నందు రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ సీతాలక్ష్మి పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగంలో విద్యుత్ సమస్యను సాగునీటి సమస్యను ముఖ్యమంత్రి పరిష్కరించారని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వం రైతుబంధు రైతు బీమా పథకాలను కల్పిస్తూ వారిని ఆర్థికంగా అనుక్షణం ఆదుకుంటుందని ఇప్పటిదాకా రైతుబంధు పథకం కింద రైతుల ఖాతాల్లోకి నేరుగా 65 వేల కోట్ల రూపాయలకు పైగా నగదు జమ చేయడం జరిగిందని చెప్పారు . అంతేకాకుండా రైతుల ధాన్యాన్ని కూడా నేరుగా తమ వద్దకే వచ్చి మద్దతు ధర ఇచ్చి కొనడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మన తెలంగాణ దేశానికే అన్నపూర్ణ అని అంటూ వ్యవసాయంలో 2014 నుంచి నేటి వరకు మన రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి ఏఈఓ అనూష వివరించడం జరిగింది. రైతులు తెలంగాణ ఏర్పడిన తర్వాత వచ్చిన మార్పులు గురించి రైతుబంధు రైతు బీమా గురించి మాట్లాడడం జరిగింది .ఈ కార్యక్రమంలో కూలీ లైన్ మేదర బస్తి పాఠశాల విద్యార్థినిలు నృత్యం గీతా లాపన చేశారు. అనంతరం చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి చిన్నారులకు జ్ఞాపికలు అందించి మహిళా రైతులతో కలిసి ఆటపాటల్లో పాల్గొన్నారు. అనంతరం మండలంలోని ఉత్తమ రైతులను సన్మానించి వారితో కలిసి సహపంక్తి భోజనాలు రైతు వేదిక వద్ద చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ పత్తి దేశానికే తల మాణికమని వరి పంట కాలం ముందుకు జరుపుకుందాం అనే పోస్టర్లు క్లస్టర్ నివేదిక పత్రిక బ్రోచర్లను చైర్పర్సన్ కౌన్సిలర్లు ఆవిష్కరించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మార్వో శర్మను, ఏవో గోపాల్రావును, ఏఈఓ అనూషను చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు రైతు దినోత్సవ శుభాకాంక్షలు ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయిదవ వార్డు కౌన్సిలర్ అనిల్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కొత్తగూడెం ఎమ్మార్వో జీవీకే శర్మ, డిసిసిబి మేనేజర్ బి విజయ కుమారి, టీబీజీకేస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, ఏవో గోపాలరావు, ఏఈఓ అనూష, ఆర్ఐ సూర్యనారాయణ, అలీమ్, రెవెన్యూ సిబ్బంది, పిఏసిఎస్ సభ్యుడు అభిలాష్, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెం ట్, కోఆప్షన్ మెంబర్లు, ఆర్పీలు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, వార్డు ప్రజలు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.



(మొదటి పేజీ తరువాయి)

2014లో 3800 ఉండగా నేడు 5386 ఎకరాల్లో సాగు చేస్తున్నామని అంటే 1586 ఎకరాలు సాగు అదనంగా వ్యవసాయం సాగుచేస్తున్నందుకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ప్రతి రైతుకు ఎకరానికి టంచనుగా రైతుబంధు సంవత్సరానికి పెట్టుడి రాయితీ క్రింద 5 వేలు వానాకాలానికి, 5 వేలు వేసవి సాగుకు వెరసి మొత్తం 10 వేలు పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు





చెప్పారు. క్లస్టర్ మొత్తం మీద 1684 మంది రైతులుండగా రైతుబంధు మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకు 16 కోట్ల 34 లక్షల 32 వేల 736 రూపాయలు వ్యయసాయం కోసం ఎలాంటి దరఖాస్తు చేయకుండా దళారుల ప్రమేయం లేకుండా మీ బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు చెప్పారు. రైతు కుటుంబంలో ఎవరైనా అకాల మరణం చెందితే రైతుబీమా క్రింద ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని చెప్పారు. ఈ క్లస్టర్లో 1192 మంది రైతులు నమోదు కాగా 32 మంది రైతులు కాలం చేశారని వారికి గాను 1 కోటి 60 లక్షలు వారి కుటుంబ సభ్యులు బ్యాంకు ఖాతాల్లో 5 లక్షలు జమచేశామని చెప్పారు. 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును అందించామని చెప్పారు. విద్యుత్ నాణ్యత లేకపోవడం వల్ల విద్యుత్ మోటార్లు కాలిపోయేవని చెప్పారు. నాణ్యత కలిగిన ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని, తద్వారా పంటసాగు పెరిగినట్లు చెప్పారు. ఈ క్లస్టర్లో చాలా మంది ప్రోగ్రెస్ రైతులు పామాయిల్ సాగు చేపట్టి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. మీరు ఇలాగే సాగులో ఆదర్శంగా నిలవాలని చెప్పారు. ముందస్తు సాగుపై రైతులు చర్చించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు తో సందేహాలను నివృత్తి చేసుకుంటూ లాభదాయకంగా సాగు చేయాలని కలెక్టర్ కోరారు. మార్చి చివరి నాటికి యాసంగి కోతలు జరిపేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులను క్షేత్రస్థాయిలో కలిసి అనుభవాలు తెలుసుకోవా లని, ప్రత్యామ్నాయ సాగు దిశగా ఆయిల్ పామ్ ను రైతులు ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతు ఆయిల్ పామ్ సాగు చేసి ప్రభుత్వం అందించే సబ్సిడీ పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాలసీలో భాగంగా జిల్లాలో ప్రతి సంవత్సరం రెండు పంటల ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రైతు దినోత్సవం సందర్భంగా వేసవి దృష్ట్యా వైద్యారోగ్య శాఖచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, సాంస్కృతిక సారధి కళాకారులచే రైతుల కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమా లపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాడిన సందేశాత్మకమైన పాటలు రైతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సీతారం నాయక్, ఏడిఏ కరుణశ్రీ, ఉద్యా న అధికారి శాంతిప్రియ, తహసిల్దార్ రంగప్రసాద్, యంపిడిఓ అప్పారావు, ఏఓ శంభోశంకర్ తదితరులు పాల్గొన్నారు.





# ఏం ఓరగా బెట్టరని రైతు సంబరాలు

- రైతుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలం
- సంబరాల మీద ఉన్న శ్రద్ధ పట్టాల పంపిణీలో లేదు
- వెంటనే ధరణి పోర్టల్ రద్దు చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- సుజాతనగర్ మండలంలో విస్తృత పర్యటన



**శామ్, జూన్03(కెరటం ప్రతినిధి)**

రైతులకు ప్రభుత్వం ఏం ఒరగ బెట్టిందని రైతు సంబరాలు నిర్వహిస్తున్నారని, రైతు సంబరాల మీద ఉన్న శ్రద్ధ పట్టాల పంపిణీలో లేదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి మండల పరిధిలోని సర్వారం గ్రామ పంచయతీ లోని గేట్ బాలు తండా, సర్పంచ్ తండాలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ ఉచితంగా ఎరువులు విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రైతులందరికీ రుణ మాఫీ చేసి ప్రభుత్వ బ్యాంకుల ద్వారా కొత్త ఋణాలను తక్షణమే అందించాలని అన్నారు.

గతంలో రైతులు చేసిన అప్పుల మీద వడ్డీలు చెల్లించాలని బ్యాంకు సిబ్బంది వేధిస్తున్నా రని ఇది అనైతికమని అన్నారు.రైతులకు గుదిబం డగా మారిన ధరణి పోర్టల్ ను రద్దుచేయాలని, ధరణి పోర్టల్‌లో అనుభవదారుడు కాలం లేకపోవడంతో భూములు కొనుక్కున్న వారు నానా ఇబ్బందులు పడుతున్నారని కావున తక్షణమే ధరణి పోర్టల్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కౌలు రైతులకు రైతు బంధు అందించా లని, 60 సంవత్సరాలు దాటిన రైతులు చనిపోతే వారికి కూడా రైతుబీమాను అందించాలని కోరారు. గడిచిన 9 ఏళ్ళుగా జరిగిన రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, పొడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు, పాయం శారద, భీము డు, కస్నా, బిక్కులాలు, రాహుల్, దేవి తదితరులు పాల్గొన్నారు.






# పంచె కట్టులో తళుక్కుమన్న కలెక్టర్

## ఆకట్టుకున్న కలెక్టర్ అనుదీప్ ఆహార్యం!



**శామ్, జూన్03(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆహార్యం మారింది. ప్యాంటు, షర్ట్ టో ఇన్ షర్ట్ చేసి కనిపించే కలెక్టర్ శనివారం విభిన్నం గా కనిపించి అందర్నీ ఆకట్టుకున్నారు అచ్చు రైతులా ఆయన పంచె కట్టులో కనిపించారు. తెల్లటి చొక్కా, జరీ అంచు పంచెలో ఆయన మెరిసిపోయారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ మార్గద ర్శకాల మేరకు శనివారం తెలంగాణ రైతు దినోత్సవం జరుగుతోంది . జిల్లాలోని 67 వ్యవసాయ క్లస్టర్ల రైతు వేదికలు సంబురాలుకు సిద్ధం చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ సంప్రదాయ దుస్తుల్లో పాల్వంచ మండలంలోని జగన్నాథపురం రైతు దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో ఎపుడు ఫాంట్, షర్ట్ ఇన్సర్ట్ ధరించే కలెక్టర్ సంప్రదాయ దుస్తులతో, మెడలో పచ్చని కండువా ధరించి,హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచా రు. రైతు దినోత్సవ వేడుకలకు భారీ సంఖ్యలో హాజరైన రైతులు ఎల్లపుడు ఫ్యాంట్ , చొక్కాతో ఇన్సర్ట్ ధరించే జిల్లా కలెక్టర్ పంచెకట్టుతో హాజరు కావడంతో ఆనందం వ్యక్తం చేశారు.



# ఎవరికోసం రైతు దినోత్సవం..?

- బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బాధావత్ ప్రతాప్
- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన యువ నాయకుడు ప్రతాప్

**శామ్, జూన్03(కెరటం ప్రతినిధి)**

ఎవరికోసం తెలంగాణ రైతు దినోత్సవం జరుపుకుంటున్నారని బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బాధావత్ ప్రతాప్ ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పార్టీ ఆఫీసులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణ రైతులకు ఏం న్యాయం చేశారు అని రైతు దినోత్సవం జరుపుకుంటున్నారని ధ్వజమెత్తారు. కెసిఆర్ గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ హామీని ఎందుకు అమలు చేయలేదు. రైతు పండించిన ప్రతి పంటను గిట్టుబాటు ధరలకు కొంటామని చెప్పి తొమ్మిదేళ్లుగా గిట్టుబాటు ధర కల్పించలేదు ఎందుకు?. యాసంగి వరి కొనుగోలు ఎందుకు ఆలస్యం అవుతుంది? బస్తా ధాన్యానికి తరుగు పేరుతో నట్టేట ఉంచుతున్న మిల్లర్లు అయినా ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తున్నది?. రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ పేరుతో చట్టంలోని సాగుదారుని పేరు ఎందుకు తొలగించింది?. ఇన్ని లోపాలు పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు మోసం చేస్తుంది. కావున ప్రజలారా ఇకనైనా మేల్కొని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లేతకుల కాంతారావు,జిల్లా సీనియర్ నాయకులు రాయల శ్రీనివాస్ రావు, పప్పుల గోపీనాథ్ మరియు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## సాధించిన ప్రగతి స్ఫూర్తిగా....

# మరిన్ని గొప్ప విజయాలు సాధిద్దాం..

- 21వ తేదీ వరకు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేద్దాం
- ప్రకృతి ఉపరీత్యాల నుండి బయట పడేందుకు ముందస్తు సాగు మేలు
- రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్
- జిల్లాలో రైతు దినోత్సవం గ్రాండ్ సక్సెస్ పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం





**శామ్, జూన్03(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం వ్యవసాయ రంగంలో సాధించిన స్ఫూర్తితో.... మనందరం సమిష్టిగా రానున్న రోజుల్లో మరిన్ని గొప్ప విజయాలు సాధిద్దామని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా రైతు దినోత్సవం వేడుకలు 67 వ్యవసాయ క్లస్టర్లలో ఘనంగా నిర్వహించామని బాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో చేసిన అభివృద్ధిని, రైతు సంక్షేమ పథకాలను వ్యవసాయ అధికారులు ఆయా గ్రామాల్లోని రైతు వేదికల్లో రైతులకు వివరించారని చెప్పారు. వ్యవసాయ శాఖ ముద్రించిన మన "తెలంగాణ దేశానికి అన్నపూర్ణ", " పంటలను నెల ముందస్తుగా సాగు చేద్దాం" అనే ప్రచార కరపత్రాలను రైతు వేదికల్లో రైతులకు అందచేశామని చెప్పారు. జగన్నాధపురం, లోతువాగు, సుజాతనగర్ రైతు వేదికలలో జరిగిన రైతు దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొని రైతులకు 2014 ముందు తరువాత వ్యవసాయ



రంగంలో సాధించిన ప్రగతిని తెలియ చేశారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిందని అన్నారు. దశాబ్ది వేడుకల్లో రైతు దినోత్సవం జరపడం వ్యవసాయంకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనం అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, సాగుకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ తో పాటు రైతుల సంక్షేమ, అభివృద్ధిని కాంక్షించి దేశంలోనే ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులు మోడల్, శాస్త్రీయ విధానంలో సాగును చేపట్టేందుకు వీలుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సలహాలు సూచనలు ఇప్పించేందుకు, రైతులు వ్యవసాయ అభివృద్ధి పై సమాలోచనలు జరిపేందుకు రైతు వేదికలను నిర్మించిందని అన్నారు. జిల్లాలో మొత్తం 67 క్లస్టర్లలో రైతు వేదికలను నిర్మించి 67 మంది యువ వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించిందని అన్నారు. 2014 ముందు కరువునేలగా అల్లాడిన తెలంగాణ ఇవాళ నేడు దేశానికి అన్నపూర్ణగా మారిందన్నారు. రైతన్నకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలతో నేడు జిల్లాలో రెండు పంటలు పండుతున్నాయని చెప్పారు. యాసంగి సీజన్లో బ్రోకెన్ రైస్ లేకుండా చూడడం, వడగండ్ల వంటి ప్రకృతి విపత్తు వల్ల కలిగే నష్టాన్ని తప్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సీజన్లను ముందుకు జరపాలని నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం రెండు సీజన్ లలో పంటను రైతులు ఒక నెల ముందు సాగు చేపట్టడం వల్ల రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో సాగునీటి సౌకర్యం మెరుగుపడటం వల్ల రైతులందరూ వరి ఒక్కటే సాగుకు చేయడం కాకుండా సంప్రదాయ పంటల సాగును విడనాడి ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టడం వల్ల భూ సారం పెరగడంతో పాటు వ్యవసాయం లాభసాటిగా మారుతుందని, సుస్థిర ఆదాయం చేకూరుతుందన్నారు. ముఖ్యంగా అత్యధిక డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్ పంటను రైతులు సాగు చేపట్టాలన్నారు. రైతులకు కావాల్సిన మొక్కలను, డ్రిప్ కు రాయితీ తో పాటు మార్కెటింగ్ కు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయంగా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ సాగులో మన జిల్లా ముందుంజలో ఉందని రైతులను, వ్యవసాయ, ఉద్యాన అధికారులను అభినందించారు.

జిల్లాలో రైతు దినోత్సవం విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులు. పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసారని వేడుకల్లో బాగస్వాములైన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా రైతు దినోత్సవం విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా పరిధిలోని మొత్తం 67 వ్యవసాయ క్లస్టర్ల పరిధిలోని రైతు వేదికలు ఈ వేడుకకు వేదికయ్యాయని చెప్పారు. రైతులు ట్రాక్టర్లతో, ఎడ్ల బండ్లపై తరలి వచ్చారని చెప్పారు. ప్రతి రైతు వేదిక మామిడి తోరణాలు, పూలతో పండుగ వాతావరణం సంతరించుకున్నాయని చెప్పారు. శు క్రవారం నుంచే అన్ని రైతువేదికలను విద్యుత్ దీపాలతో అలంకరించామని చెప్పారు. మామిడి తోరణాలు, అరటి ఆకులు, బంతిపూలతో రైతు వేదికలు సరికొత్త పండుగ శోభను సంతరించుకొని రైతులకు ఆత్మీయ ఆహ్వానం పలికాయని చెప్పారు. ఈ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు, క్లస్టర్ పరిధిలో సాధించిన విజయాలను తెలుపుతూ వ్యవసాయ అధికారులు ప్రదర్శించిన ఫ్లెక్సీలు రైతులను విశేషంగా ఆకట్టుకున్నాయని చెప్పారు. ఇదే స్ఫూర్తితో 21వ తేదీ వరకు జరుగనున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. సుజాతనగర్ క్లస్టర్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ రైతులతో సహపంక్తి భోజనం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పిన విషయాలను ఓపిగ్గా విన్నారు. వేడుకల్లో క్లస్టర్ పరిధిలోని రైతు క్లస్టర్ పరిధి రైతు వేదిక లోని ఆదర్శ రైతులను ఆయిల్ ఫామ్ సాగు చేసే చేస్తున్న పలు రైతులను ప్రజాప్రతినిధులు అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం చివరలో ప్రతి క్లస్టర్ పరిధిలో ప్రజాప్రతినిధులు ,అధికారులు, రైతులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.







## ఉత్తమ రైతును అభినందించిన కొల్లు పద్మ

**శామ్, జూన్03(కెరటం ప్రతినిధి)**

రైతు దినోత్సవం సందర్భంగా శ్రీనగర్ పంచాయతీ పెద్దలు, వార్డు సభ్యులు వట్టికొండ సాంబశివరావుని లక్ష్మీదేవి పల్లి మండలం ఉత్తమ రైతుగా గుర్తించి కలెక్టర్ అనుదీప్, కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఉత్తమ రైతుగా ఎంపికైన వట్టికొండ సాంబశివరావును ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ దంపతులు, శ్రీనగర్ సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు అభినందించారు.

### ఒడిశా ట్రైన్ యాక్సిడెంట్ పట్ల

# ఎడవల్లి తీవ్ర దిగ్భ్రాంతి

**శామ్, జూన్03(కెరటం ప్రతినిధి)**

ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం పట్ల టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ గారు మాట్లాడుతూ ఒడిశా ట్రైన్ యాక్సిడెంట్ తివ్ర దిగ్బ్రంతీకి గురి చేసింది సుమారు 250మంది పైగా చనిపోవడం 1000మందికి పైగా తీవ్రగా గాయపడ్డారని తెలిపారు. నైతిక బాధ్యత కేంద్ర రైల్వే శాఖామంత్రి, కేంద్రం బాధ్యత వహించాలి, మృతల కుటుంబాలకు తక్షణం కేంద్రం 50



లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తీవ్రంగా గాయపడిన వారికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని, దేశంలో ట్రైన్స్ నైపుణ్యంలో మంచి టెక్నాలజీ వచ్చిన తర్వాత కూడా యాక్సిడెంట్స్ కావడం విడ్డూరం అని, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర రైల్వే శాఖామంత్రి రాజీనామా చేయాలని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ డిమాండ్ చేశారు.